సూర్య
www.suryaa.com
ఆదివారం
13.10.2024



## చిత్తు చిత్తుల బొమ్మ...

# శివుని ముద్దాల గుమ్మ

# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

2024 టి-20 ప్రపంచకప్ ను అందుకున్నాక, భారత క్రికెట్ దిగ్గజాలు 'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ' పొట్టి ఫార్మాట్ కు వీడ్కోలు పలికారు. టీ-20 క్రికెట్ పుట్టినప్పటి నుండి జట్టులో భాగం అయిన వీరిద్దరూ ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించటంతో అందరూ 'భారత్ జట్టు మళ్ళీ ఇలా నెంబర్-1 స్థానంలో ముందుకు కొనసాగ గలుగుతుందా.? అనే సందేహం ఉంది. మీరేమంటారు? సర్

– కర్రి విజయకుమార్, కాకినాడ

మీరన్నది నిజమే విజయ్ గారూ.... భారత క్రికెట్ దిగ్గజాలు 'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ' టీ-20 క్రికెట్ పుట్టినప్పటి నుండి జట్టులో భాగం అయిన వీరిద్దరూ ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించటం ఆశ్చర్యం అనిపించదు. అయితే, శర్మ-విరాట్ ల రిటైర్మెంట్ అనంతరం 'సూర్య కుమార్' కు కెప్టెన్ గా బాధ్యతలు అప్పగించింది భారత బోర్డు యాజమాన్యం. ఇక కోచ్ గా గంభీర్ రావడంతో కుర్ర క్రికెటర్లు అందరికి పండగ లాగా మంచి అవకాశాలు దక్కుతున్నాయి. నితీష్, హర్షిత్, మయాంక్, అభిషేక్, పరాగ్ వంటి యువకులందరికి వారి సామర్థ్యాన్ని చూపించుకునేందుకు అవకాశాలు దక్కుతున్నాయి. నిన్న జరిగిన ఇండియా vs బంగ్లాదేశ్ రెండవ టీ-20లో భారత్ పవర్ ప్లే లోనే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో నితీష్-రింకు ల జోడి భారత్ ను కష్టాల నుండి బయట పడేసింది. నితీష్ తన ఆటలో చూపిన టెంపర్మెంట్ అత్యద్భుతం అంటు కొనియాడుతున్నారు సీనియర్లు. ఫాస్ట్ బౌలింగ్ ఆల్-రౌండర్ ల కొరత ఉన్న ఈ సమయంలో నితీష్ జట్టుకు ఎంతో ఉపయోగపడతారు. హార్దిక్ పాండ్య తరువాత మళ్ళీ ఆ స్థాయి కలిగిన పేస్-ఆల్ రౌండర్ ప్రస్తుత భారత్ జట్టులో మరొకరు లేరు. ఇపుడు ఆ లోటును నితీష్ భర్తీ చేస్తున్నారు. అతని అమోఘమైన ప్రదర్శన కు గాను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు మన తెలుగు కుర్రాడు "నితీష్" ను వరించింది.అది అలా ఉండగా, 'రింకు సింగ్' చూపిస్తున్న నిలకడతనం బహుశా టీ-20 క్రికెట్ లో ఎవరూ చూపించి ఉండరు అనే స్థాయిలో రింకు మీద ప్రశంసలు వచ్చి పడుతున్నాయి. దీనితో రింకు,జట్టులో తన స్థానం ఖాయం చేసుకున్నట్లే. అలాగే బౌలర్ గా ఈ సిరీస్ లో నే డెబ్యూ చేసిన మయాంక్ యాదవ్ సైతం మంచి లైన్ అండ్ లెన్త్ తో బౌలింగ్ చేస్తూ మన్ననలు పొందుతున్నారు. సూర్య, హార్దిక్ ల వంటి సీనియర్ ఆటగాళ్లు తమ జూనియర్ కుర్రాళ్లను అత్యద్భుతంగా ముందుకు తీసుకెళు న్నారు. వారు జూనియర్స్ లో నింపే ఆత్మస్థైర్యం వలనే ఇలాంటి ఫలితాలు వస్తున్నాయి అనడంలో సందేహమే లేదు. దీనితో, శర్మ-విరాట్ లు జట్టులో లేకున్నా, జోరు తగ్గనివ్వకుండా, కుర్రాలంతా "అదే హోరు..అదే జోరు.." ను కొనసాగిస్తున్నారు అని క్రికెట్ అభిమానులు ఖుషి అవుతున్నారు.

కార్పొరేట్ కల్చర్ లో సేవాభావాలను కనపరిచిన ప్రముఖ వ్యాపార దిగ్గజం టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ శ్రీ రతన్ టాటా మరణం ఆవేదన కలిగిస్తోంది. మీరేమం టారు సర్..


నిర్మాలా దేవి విజయపురం, హైదరాబాద్

టాటా అనేది ఒక సామాన్యుడి బ్రాండ్‌గా, మధ్యతరగతి అవసరంగా మార్చి చూపించిన ఘనుడు రతన్ టాటా. రతన్ టాటా జీవితాన్ని, ఆయన సాధించిన విజయ శిఖరాలను నేటి యువతకు ఒక పాఠంలా చెప్పవచ్చు. అలాగే రాబోయే కొత్త తరం వ్యాపార వేత్తలకు ఆయన వ్యాపార శైలిని ఒక నిఘంటువుగా చూపించవచ్చు. వ్యాపారం అంటే ప్రతి సారి అన్ని కోణాలలో లాభాపేక్షే అంతిమ లక్ష్యం కాకూడదు అంటూ కొన్ని సార్లు వినియోగదారుని శ్రేయస్సుని, వారి ఆర్థిక స్థితి గతులను కూడా పరిగణలోకి తీసుకుని ఉత్పత్తులను సృష్టించాలి అనే భావనలో రతన్ టాటా వ్యాపారాన్ని కొనసాగించే వారు. అందులో భాగమే లక్ష రూపాయలకు కారు అంటూ అతి సామాన్యుడి సొంత కారు కలను 'నానో' రూపంలో తీర్చిన గొప్ప మనసున్న వ్యాపార వేత్త రతన్ టాటా. కార్పొరేట్ కల్చర్ లో రతన్ టాటా పేరు ఎప్పటికి చెరి గి పోలేనిది ఎవ్వరు అందుకోలేనిది. టాటా గ్రూప్స్ నుండి తయారయ్యే ఉత్పత్తులు వినియోగదారుని తృప్తినే ఎక్కువగా పరిగణలోకి తీసుకునేది. టాటా గ్రూప్స్ పోటీగా ఎన్నో కార్పొరేట్ సంస్థలు పారిశ్రామిక రంగంలో పుట్టగొడుగుల మాదిరి తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నా రతన్ టాటా ఎప్పుడు తానూ నియమించుకున్న విలువల కు కట్టుబడే వ్యాపారాన్ని కొనసాగించారు.అలాగే టాటా గ్రూప్స్ చైర్మన్ గానే కాకుండా ఆయన పలు సేవా కార్యక్రమాలు చేపట్టి గొప్ప మానవతా వాదిగా కూడా దేశ ప్రజల మనస్సులలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

కరోనా వంటి మహమ్మారి దేశాన్ని చుట్టుముట్టిన సమయంలో కూడా రతన్ టాటా తన విశాలమైన మనస్సును చాటుకుంటూ దేశ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సుమారు 1500 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. అలాగే తన వ్యాపార సంస్థలలో పని చేసే ఉద్యోగులను సైతం తన కుటుంబ సభ్యులుగా భావించే దాతృత్వం రతన్ టాటా సొంతం. అంతటి మహా మానవతావాది నిన్న రాత్రి పరమపదించారు. ఆయన మృతి టాటా గ్రూప్స్ సంస్థలకే కాదు దేశ పారిశ్రామిక రంగానికి ఒక తీరని లోటనే చెప్పాలి. బ్రతికి ఉన్నన్నాళ్ళు తానూ నమ్ముకున్న విలువలకు కట్టుబడి వ్యాపారాలు చేసి అంచలంచలుగా ఎదుగుతూ దేశ పారిశ్రామిక రంగాన్ని ప్రభావిత చేసే స్థాయికి ఎదిగి ఒదిగారు రతన్ టాటా. టాటా స్టీల్, టాటా మోటర్స్, టాటా కంజ్యూమర్స్, టాటా పవర్, టాటా కన్సల్టెన్సీ, టాటా కమ్యూనికేషన్స్ అంటూ పలు సంస్థలను సృష్టించి టాటా గ్రూప్స్ పేరిట అటు దేశీయ స్టాక్ మార్కెట్లలో కూడా తన బలమైన ముద్ర వేశారు రతన్ టాటా.

# జనం మెచ్చిన తొలితరం సినిమా దర్శకుడు కేవి రెడ్డి

**లెజెండ్**



**(గతవారం తరువాయి)**

మాయాబజార్ కంటే ముందుగా నిర్మించిన "ఇద్దరు పెళ్ళాలు" " సొంత ఊరు" సినిమాల్లో ఎన్టీరామారావు కృష్ణుడిగా నటించినప్పటికీ పెద్దగా గుర్తింపు సంపాదించుకోలేకపోయాడు. పైగా రెండు సినిమాలు పరాజయం పొందాయి. ఈ పరిస్థితిలో కేవీరెడ్డి తన మాయాబజార్ సినిమాలో ఎన్టీ రామారావుకి కృష్ణుడి వేషం ఇచ్చాడు. సెంటిమెంట్గా ఎన్టీరామారావు కృష్ణుడు వేషం వేస్తే మాయాబజార్ సినిమా కూడా పరాజయం అవుతుందేమోనని అందరూ భయపడ్డారు. కానీ అందరి ఊహల్ని ఆలోచనల్ని తారుమారు చేస్తూ మాయాబజార్ సినిమా ప్రపంచ స్థాయి సినిమాగా మిగిలిపోయింది. ఆ విధంగా ఎన్టి రామారావు కె.వి.రెడ్డి కారణంగా కృష్ణుడు అనే ఒక దివ్య రూపానికి ముద్రగా నేటికి చెప్పబడుతున్నాడు.

**అటుపోట్లు :**

క్రమశిక్షణ అంకిత భావం తన ప్రత్యేక ఆస్తులుగా చలామణి అయ్యే కె.వి.రెడ్డి, తన జీవితంలో ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు . సత్య హరిశ్చంద్ర (1964), ఉమా చండీ గౌరీ శంకరుల కథ (1968), భాగ్య చక్రం (1968) సినిమాలు పరాజయం పాలవడంతో కె.వి.రెడ్డి దర్శకుడిగా వెనకబడిపోయాడు. అంతవరకు విజయవంతమైన సినిమా ల దర్శకుడిగా నిర్మాతలు అతడు ఇంటి ముందు వరుస కట్టేవారు. పరాజయం ఎదురయ్యేసరికి కె.వి.రెడ్డిని పలకరించే వాళ్లే కర-ువైపోయారు. తాను విజయాలు సాధించి పెట్టిన వాహిని సంస్థ కొన్ని ఆర్థిక సామాజిక కారణాలతో విజయ సంస్థలో విలీనం అయింది. ఈ విజయ సంస్థ ద్వారా కె.వి.రెడ్డి తీసిన సినిమాలు పరాజయం పాలయ్యాయి. కె.వి రెడ్డికి సంబంధించిన సాంకేతిక నిపుణులను విజయా ప్రొడక్షన్స్ లో ఉద్యోగం నుంచి తొలగించడం, తనకు ఇచ్చిన కారును వెనక్కి తెప్పించుకోవడం వంటి అవమానాలను కె.వి.రెడ్డి తట్టుకోలేక పోయాడు కానీ నిర్భయంగా తనని తాను సంభాలించుకున్నాడు.

**ఎన్టీఆర్ కేవి రెడ్డిల గురుశిష్యుల బంధం**

**శ్రీకృష్ణసత్య సినిమా రూపకల్పన :**

ఎన్టీ రామారావు కె.వి.రెడ్డిని తన గురువుగా భావించేవాడు. కె.వి.రెడ్డి సినిమా ప్రస్థానం వెనుకబడిపోయిన సమయంలో తన గురువును ఆదరించాలనే సంకల్పంతో ముందుకు వచ్చాడు ఎన్టీఆర్. తన సొంత సంస్థ ద్వారా శ్రీకృష్ణసత్య (1971) సినిమా తీయించాడు. అప్పటికి కె.వి.రెడ్డి ఆరోగ్యం క్షీణించింది.కాబట్టి మునుపటిలా కాకుండా కుర్చీలో ఒక దగ్గర కూర్చుని నటినటులకు సూచనలు ఇస్తూ సినిమా పూర్తిచేశాడు. పరాజయాల ముద్రతో తన ప్రస్థానం ముగించాల్సి వస్తుందన్న భయాందోళనల నుంచి కేవి రెడ్డిని బయటపడేస్తూ ....1971లో విడుదలైన శ్రీకృష్ణసత్య సినిమా మంచి విజయం సాధించి పెట్టింది. మళ్లీ విజయవంతమైన సినిమా దర్శకుల జాబితాలో చేరి ఆ సంతృప్తితో 1972లో కె.వి.రెడ్డి శాశ్వతంగా నిష్క్రమించాడు .

**కె.వి రెడ్డి కుటుంబం :**

కె.వి రెడ్డికి 9 మంది సంతానం. వారిలో ఐదుగురు ఆడపిల్లలు నలుగురు మగ పిల్లలు.లక్ష్మీదేవి, సుమిత్రాదేవి, పార్వతీదేవి, గీతాలక్ష్మీ వరలక్ష్మి అనేవాళ్ళు కూతుళ్లు. వీరిలో పార్వతీదేవి కుమారుడు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రస్తుతం డోన్ నియోజకవర్గానికి వైయస్సార్సీపి పార్టీ తరఫున శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.ఇక శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, కొండారెడ్డి కుమారులు.

**అత్యుత్తమ సినిమాగా మాయాబజార్ :** 2013లో దేశవ్యాప్తంగా నిర్వహించిన బెస్ట్ మూవీ పోల్ లో ఇప్పటివరకూ వచ్చిన భారతీయ సినిమాల్లో అత్యుత్తమంగా మాయాబజార్ సినిమా పేర్కొనబడింది.

**కాలధర్మం:**

కె.వి రెడ్డి భార్య శేషమ్మకు క్యాన్సర్ వ్యాధి సోకింది. భార్య అంటే ఎంతో అభిమానం ప్రేమ ఉన్న కె.వి.రెడ్డి ఈ నిజాన్ని తట్టుకోలేక పోయాడు. మానసికంగా కృంగిపోయాడు. అప్పటికే తనకి రక్తపోటు, చక్కెర వ్యాధి, ఉన్నాయి. కాగా భార్య అనారోగ్య విషయం బయటపడగానే తాను మాత్రలు వేసుకోవడం మానేశాడు. భార్య లేని జీవితాన్ని భరించలేక పోతూ భార్య కంటే తానే ముందు వెళ్లి పోవాలని సంకల్పించుకున్నాడు. అప్పటికి పిల్లలందరు రంగాల్లో వాళ్ళు స్థిరపడిపోయారు. ఇక జీవితంలో ఎటువంటి ఆశలు లేవు. కాబట్టి కఠినంగా నిర్ణయం తీసుకున్నాడు. ఆ విధంగా సెప్టెంబర్ 15 , 1972లో ఆకస్మాత్తుగా గుండెపోటుతో ఈ లోకం వదిలి వెళ్ళిపోయాడు. భర్త వెళ్లిపోయిన మూడు నెలలకి భార్య శేషమ్మ కూడా తనువు చాలించింది. ఒక తరం చూస్తుండగానే అదృశ్యమైపోయింది.

## నవ కవిత్వం

### భారత రత్నానికి 'టాటా'



అలుపెరుగని మహాయోగి
అపర దానకర్ణుడు రతన్
వాణిజ్య వేత్తలకే మార్గదర్శి
దేశభక్తిని శ్వాసించిన మేధావి
మానవత్వం పరిమళించిన మహర్షి
దేశానికే అంకితమైన బ్రహ్మచారి
లక్షల ఉద్యోగాలు కల్పించిన దాత
నిరాడంబరతే ఆదర్శప్రాయం !

గుండుసూది నుంచి విమానం దాకా
కారు నుంచి కిరాణం వరకు..
ఉక్కు నుంచి ఉప్పు దాకా..
నాణ్యతకే పట్టం కట్టిన కృషీవలుడు
దివ్య మేరునగ మన రతన్ టాటా..
భరతమాత మెచ్చిన సొక్కం
బంగారం !

నీకు లేరెవరూ సాటి
నీకు నువ్వే సరైన పోటీ
నీ జీవితం పరహితం
నీ మతం మానవత్వం
నీ కులం దాతృత్వం
నీవే మా భారత రత్నం !

**మధుపాలీ**
**9949700037**

## లేఖలు

**ముఖచిత్ర కథనం**

ఎన్నాళ్లుగానో పాలకొండ జమిందారుల కోటలో పూజలందుకున్న దుర్గమ్మ, కోటదుర్గగా జనం పూజలందుకునేలా రూపాంతరం చెందిన విధానం, జమిందారీ వ్యవస్థ వివరాలను సైతం సువిశాలంగా వివరించిన విధానం చాలా బాగుంది. విపులనాత్మక వ్యాసం అందించిన రచయితకు సంపాదకీయ వర్గానికి ధన్యవాదములు అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నాము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.


**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరం దిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## గణిత వైశిష్ట్యం




ప్రతీ సంక్లిష్ట సమస్యకు
ఒకటి కన్నా ఎక్కువ
పరిష్కార లుంటాయని
తెలిపేది గణితం

గణితశాస్త్ర అధ్యయనం
కార్యకారణ సిద్ధాంతాన్ని
ప్రతిపాదిస్తుంది
మనస్సుని ఉత్తేజపరచి
నూతన శక్తినిస్తుంది
సాధారణ జీవన సమస్యలు
ఎదుర్కోవడానికి మనల్ని
సిద్ధం చేస్తుంది


స్వచ్ఛమైన గణితం
తెలివి, సామర్ధ్యాలలోని
లోపాలు పరిహరిస్తూ
మేధోశక్తిని పెంపొందిస్తుంది
అంతర్లీన భావనలను
బహిర్గతం చేస్తుంది


నిర్మాణాత్మకమైన గణితశాస్త్రం
మన ఊహలకు రెక్కలనిచ్చి
ఆశా సౌధాలకు
మనల్ని చేరవేస్తుంది

గణితశాస్త్రం సత్యం మాత్రమేకాదు
అపురూపమైన అందంతో
ఒక శిల్పి చెక్కిన రూపంలాగ
కాసింత మృదుత్వం
మరింత కాఠిన్యంతో
మనల్ని ఓలలాడిస్తుంది

**–మండా వెంకట అప్పారావు**
**9347589272**

ఫన్ చ్







నారు

సూర్య బుడత

బాలల కథ

# అమ్మ మాట

నేనూ, మా అన్న ఉండేవాళ్ళం, మా యింటికల్లా పిల్లలం. మా ఇంటికెవరేనా పిల్లలొస్తే మాకెంతో సంతోషంగా ఉండేది. ఎవరూ లేనప్పుడు, మేం చదవనప్పుడూ మేమిద్దరం ఆడుకునేవాళ్లం.

ఇలా ఉంటుంటే– మా యింటికి చుట్టాలొచ్చారు. వాళ్లతో వాళ్ల పిల్లలు ముగ్గురు వచ్చారు– సూర్యం, భాస్కరం, నారాయణ. మాకు లేక లేక నేస్తాలు దొరకడం మూలాన్నీ, మా నాన్నగారు ఇంట్లో లేని మూలాన్నీ ఆ వేళ మధ్యాహ్నం అంతా ఆటలాడేశాం. ఆ వేళ పౌర్ణమి రాత్రి వెన్నెట్లో దొంగాటాడుదాం అని పెంద్రాళే అందరం అన్నాలు తినేశాం. మా అన్నావాళ్ళు అప్పుడే మా యింటి ముందర సిద్ధంగా కూర్చున్నారు.



నేను కూడా వెళ్ళిపోతుంటే, మా అమ్మ అంది–"నాయనా! పొద్దున్నుంచి పుస్తకం ముట్టుకోలేదు కదా! ఇప్పుడేనా చదవరాదూ? రాత్రిళ్ళు ఆటలేమిటీ? పురుగూ పుట్రాను!" అంది. నేనన్నానూ–"అమ్మా! పొద్దున్నేకదే పుస్తకాల పెట్టి సర్దేనూ? పుస్తకం ముట్టుకోలేదంటావేం?" అని, అమ్మ ఒద్దంటున్నా కూడా వినకుండా పెరట్లోకి పారిపోయాను.


సరే, దొంగాటకి పంటలేసుకున్నాం. సూర్యం దొంగయ్యాడు. ఉన్నవాళ్ళలోకి నేనే కొంచెం చిన్నవాణ్ణి. అందుచేత నన్నే సూర్యం తరిమాడు. పరిగెడుతూ కంగారులో ఓ కప్పని తొక్కాను. బెదిరిపోయి నాలాగే గెంతుతున్న ఆ కప్ప నా కాళ్ళకింద పడింది. ఆ కంగారుతో వరండాలోకి పరిగెత్తాను. పొద్దున్న తిని పారేసిన అరిటిపండు తొక్కమీద కాలు పడింది. అది బోరగిల్లా ఉందేమో, పడీ పడ్డంతోటే కాలు జారి కింద పడ్డాను. తలకి, మోచేతికి దెబ్బలు తగిలాయి.


అప్పుడే ఆఫీసునుంచి వస్తున్న మా నాన్నారు నన్నప్పుడు తీసుకెళ్ళి పక్క మీద పడుకోబెట్టి సేదతీర్చిన తరువాత, తాపీగా నే చెప్పిందంతా విని ఫక్కున నవ్వి, అన్నారు: "చూశావా! అమ్మకి పెంకి సమాధానం చెప్పి, అమ్మ వద్దంటున్నా ఆటకి వెళ్ళినందుకు ప్రతిఫలం చూశావా! అమ్మ మాటే వినుంటే నీకు ఈ తిప్పలే లేకపోను గదా" అని బుద్ధి చెప్పారు. తక్కిన పిల్లలంతా బొమ్మల్లా నిలబడిపోయారు.

అప్పట్నించి నేను అమ్మ చెప్పినట్లు విని బుద్ధిగా ఉంటున్నాను

అన్న మిడుటకన్న అధిక దానంబుల
నెన్ని చేయనేమి యెన్నఁబోరు
అన్న మెన్న జీవనాధార మగునయా
విశ్వదాభిరామ! వినుర వేమ!

ఇతర దానాలు ఎన్ని చేసినా అన్నదానంతో సాటిగావు. ఆలోచిస్తే అన్నమే యీ లోకంలో జీవనాధారం.










# ప్రమాదకరమైన వ్యాధుల నుండి మెనింజైటిస్ నివారణ శక్తి

హైదరాబాద్,అక్టోబర్8,2024:వ్యాక్సిన్ ద్వారా నివారించగల ఒక తీవ్రమైన ఇన్ఫెక్షన్, మెనింజైటిస్. ఇది అతి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగి ఉంటుంది. మరీ ముఖ్యంగా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవాన్ని ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచడం మరియు ఈ వ్యాధిని నిర్మూలించడానికి జరుగుతున్న ప్రపంచ ప్రయత్నాలను ముందుకు తీసుకువెళ్లడం, సమస్యను ముందుగా గుర్తించడం మరియు టీకా ద్వారా వ్యాధిని నివారించడం, తద్వారా ప్రాణాలను రక్షించే సామర్థ్యాన్ని ప్రోత్సహించడం కోసం నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 2.5 మిలియన్లకు పైగా మెనింజైటిస్ కేసులు నమోదవుతున్నాయి, ఇది తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని సూచిస్తుంది, ఎందుకంటే ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో దాదాపు 70% మంది ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు.

మెనింజైటిస్ అనేది మెదడు మరియు వెన్నుపాము (మెనింజెస్) చుట్టూ ఉన్న రక్షిత పొరల యొక్క వాపు. సాధారణంగా బ్యాక్టీరియా, ఫంగల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. మెనింజైటిస్ బారిన పడిన రోగులలో క్లినికల్ లక్షణాలు , వ్యాధి తీవ్రత (తీవ్రమైన, సబ్-అక్యూట్ లేదా క్రానిక్), మెదడు ప్రమేయం (మెనింగో-ఎన్సెఫాలిటిస్) మరియు శారీరక సమస్యలు (ఉదా. సెప్సిస్) ఆధారంగా మారుతూ ఉంటాయి. మెనింజైటిస్ యొక్క సాధారణ లక్షణాలు మెడ పట్టేయడం , జ్వరం, గందరగోళం లేదా మానసిక స్థితి మారడం, తలనొప్పి, వికారం మరియు వాంతులు వంటివి ఉంటాయి. తక్కువగా కనిపించే లక్షణాలలో మూర్ఛలు, కోమా మరియు నరాల సంబంధిత లోపాలు (ఉదాహరణకు వినికిడి లేదా దృష్టి లోపం, అభిజ్ఞా బలహీనత లేదా అవయవాల బలహీనత) ఉంటాయి.




మెనింజైటిస్-సంబంధిత మరణాలు అత్యధికంగా ఉన్న మొదటి మూడు దేశాలలో భారతదేశం ఉంది. అక్యూట్ బాక్టీరియల్ మెనింజైటిస్‌కు కారణమయ్యే మూడు వ్యాధికారక కారకాలలో, నీసేరియా మెనింజైటిడిస్ ఒకటి. చికిత్స ఉన్నప్పటికీ 15% వరకు మరియు చికిత్స చేయనప్పుడు 50% వరకు మరణాల రేటును ఇది కలిగి ఉంది. 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో తీవ్రమైన బాక్టీరియల్ మెనింజైటిస్‌కు కారణమయ్యే నీసేరియా మెనింజైటిడిస్ పెరుగుదలను అధ్యయనాలు చూపించాయి.

ఈ పరిస్థితి గురించి డాక్టర్ సురేంద్రనాథ్, పీడియాట్రిషియన్, హెచ్ఓడి పీడియాట్రిక్స్, విజయ్ మేరీ హాస్పిటల్, హైదరాబాద్ మాట్లాడుతూ , "మెనింజైటిస్ అకస్మాత్తుగా వస్తుంది, కానీ సమయానికి తగిన రీతిలో టీకాలు వేయడంతో మనం దానిని అడ్డుకోవచ్చు. వ్యక్తులు మరియు సంఘాలు రెండింటినీ రక్షించడంలో సకాలంలో రోగనిరోధక శక్తిని నిర్ధారించడం చాలా ముఖ్యం. రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు మరియు రద్దీగా ఉండే వాతావరణంలో నివసించే కళాశాల విద్యార్థులు వంటి వారు అధిక-ప్రమాదకర వ్యక్తులు టీకాకు ప్రాధాన్యత ఇవ్వాలి.." అని అన్నారు.

ఈ ప్రాణాంతక వ్యాధిని ఎదుర్కోవడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) మెనింగోకాకల్ వ్యాక్సిన్‌ను 9-23 నెలల మధ్య 2-డోస్ లుగా ఇవ్వాలని మరియు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్న 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు వారికి ఒక డోస్‌గా సిఫార్సు చేయబడుతుంది.

మీ పిల్లల వయస్సు 9 నెలలు మరియు అంతకంటే ఎక్కువ ఉంటే, వారు ఇన్వాసివ్ మెనింగోకోకల్ వ్యాధికి వ్యతిరేకంగా టీకాను పొందారని నిర్ధారించుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ఓ) 2030 నాటికి బ్యాక్టీరియా మెనింజైటిస్ మహమ్మారిని తొలగించే లక్ష్యంతో ఒక రోడ్‌మ్యాప్‌ను ప్రారంభించింది, టీకా-నివారించగల కేసులను 50% మరియు మరణాలను 70% తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. మనం ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, మన పిల్లలను మరియు సంఘాలను రక్షించుకోవడానికి కట్టుబడి ఉందాం. ఈరోజు చురుకైన చర్యలు తీసుకోవడం వల్ల రేపటి తరాన్ని రక్షించవచ్చు, అది అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది.



**డాక్టర్ సురేంద్రనాథ్, పీడియాట్రిషియన్, హెచ్ఓడి- పీడియాట్రిక్స్, విజయ్ మేరీ హాస్పిటల్, హైదరాబాద్**

# క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్- వెర్డినో హెర్బిసైడ్ మరియు కనక్ 600 బూమ్ స్ప్రేయర్

ప్రముఖ వ్యవసాయ రసాయన సంస్థ అయిన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్, దాని హెర్బిసైడ్ పోర్ట్‌ఫోలియోకు కొత్త అదనంగా వెర్డినోను ప్రారంభించినట్లు ప్రకటించింది. వెర్డినో అధునాతన కలుపు నియంత్రణ పరిష్కారాలను అందిస్తుంది, భారతదేశం అంతటా గోధుమ రైతుల అవసరాలను తీర్చడానికి అత్యంత సరసమైన %ఴ% మేడ్-ఇన్-ఇండియా, కనక్ 600 బూమ్ స్ప్రేయర్‌తో రూపొందించబడింది, ఇది పంజాబ్, హర్యానా మరియు ఉత్తర ప్రదేశ్ గోధుమ రైతులకు సంపూర్ణ ప్రయోజనాలను అందించడానికి సిద్ధంగా ఉంది.




**వెర్డినో హెర్బిసైడ్:** భారతదేశంలో తయారు చేయబడింది, గోధుమ రైతుల కోసం తయారు చేయబడింది వెర్డినో అనేది గోధుమ పంటలలో కలుపు నిర్వహణ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన హెర్బిసైడ్. భారతదేశంలో సగర్వంగా తయారు చేయబడిన వెర్డినో, గోధుమ రైతులకు అత్యంత సవాలుగా ఉండే కలుపు మొక్కలలో ఒకటైన ఫాలారిస్ మైనర్‌పై సమర్థవంతమైన నియంత్రణను అందిస్తుంది. గోధుమలను విత్తిన 0-3 రోజులలోపు దాని ముందస్తు అప్లికేషన్, కలుపు మొక్కలు పంట పెరుగుదలను ప్రభావితం చేసే ముందు వాటిని పరిష్కరించేలా చూస్తుంది. ఇది దీర్ఘకాలిక నియంత్రణకు మరియు ఆరోగ్యకరమైన గోధుమ పంటలకు దారితీస్తుంది, చివరికి దిగుబడిని పెంచుతుంది.

**కనక్ 600 బూమ్ స్ప్రేయర్ :** కనక్ 600 బూమ్ స్ప్రేయర్, 12-మీటర్ల బూమ్‌తో భారతదేశం యొక్క అత్యంత సరసమైన మరియు సమర్థవంతమైన యంత్రం, ఒకే పాస్‌లో 12 మీటర్లకు పైగా ఖచ్చితమైన పై నుండి క్రిందికి స్ప్రేని అందిస్తుంది, వ్యర్థాలను తగ్గిస్తుంది మరియు రసాయనాలను ఆదా చేస్తుంది. ఈ మేడ్ ఇన్ ఇండియా మెషీన్ వ్యవసాయ సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచడంపై క్రిస్టల్ దృష్టిని ఉదహరిస్తుంది.

లాంచ్‌పై క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అంకుర్ అగర్వాల్ మాట్లాడుతూ, "వెర్డినో మరియు కనక్ 600 బూమ్ స్ప్రేయర్ రైతులకు సమర్థవంతమైన, సురక్షితమైన మరియు వినూత్నమైన పంట రక్షణ పరిష్కారాలను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనం. వెర్డినో అత్యుత్తమ కలుపు నిర్వహణను నిర్ధారిస్తుంది, గోధుమ పంటను కాపాడుతుంది మరియు అధిక వ్యవసాయ ఉత్పాదకతకు మద్దతు ఇస్తుంది, అయితే కనక్ 600 బూమ్ స్ప్రేయర్ పిచికారీ ప్రక్రియను సులభతరం చేస్తుంది మరియు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఉత్పత్తులు కలిసి, అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాధనాలు మరియు సాంకేతికతలతో భారతీయ రైతులను శక్తివంతం చేయడానికి మా నిబద్ధతను కలిగి ఉంటాయి.

ఈ సందర్భంగా క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ యొక్క సేల్స్ మార్కెటింగ్ హెడ్ మిస్టర్ సోహిత్ సత్యవాలి మాట్లాడుతూ, "వెర్డినో మరియు కనక్ 600తో మేము గోధుమ రైతులకు సమగ్ర పరిష్కారాన్ని అందిస్తున్నాము. వెర్డినో కలుపు రహిత పొలాలను నిర్ధారిస్తుంది, అయితే కనక్ 600 స్ప్రేయింగ్ సామర్థ్యాన్ని పెంచుతుంది-అవి కలిసి మంచి దిగుబడి మరియు లాభదాయకతను సాధించడంలో రైతులకు మద్దతునిచ్చే శక్తివంతమైన కలయికను ఏర్పరుస్తాయి.

వెర్డినో మరియు కనక్ 600 బూమ్ స్ప్రేయర్ రెండూ ఇప్పుడు క్రిస్టల్ యొక్క అధీకృత పంపిణీదారులు మరియు రిటైల్ సేల్స్ పాయింట్లలో అందుబాటులో ఉన్నాయి.

క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ వ్యవసాయ ఉత్పాదకత మరియు స్థిరత్వాన్ని పెంచే వినూత్న, స్వదేశీ పరిష్కారాలతో భారతీయ రైతులకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది.

## సరికొత్త సీరియల్

# చాకిరేవు



పల్లెకు దూరంగా, వంకగడ్డకు దగ్గరగా ఉన్న గుడిసెల్లోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ, వంకగడ్డకు కాస్త దూరంలో, ఎత్తుగా ఉన్న గుడిసెల ప్రజలు భయంగా, వంకకు సంబంధం లేకుండా చాలా దూరంగా ఉన్న గుడిసెల్లో, మిద్దెల్లోని ప్రజలు ఏమాత్రం భయం, బెణుకు, అలజడి, అభద్రతా లేకుండా హాయిగా, నిర్మలంగా, పదిలంగా.

వేముల పల్లెలో వంద ఇళ్లు ఉన్నాయి. పల్లెలో గుడిసెల శాతం ఎక్కువైనా మిద్దెల, మాడీల మాటే శాశనం. అందరూ కలిసి నివసిస్తున్నారని చెప్పే అవకాశం లేదు. పల్లె ప్రజలు ఒక్కటిలా కనపడినా ఎప్పటికీ ఒక్కటి కాలేరు, అయ్యే అవకాశం లేదు, అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు, ఆశిస్తున్నారు.

వేములలో గుడిసెలన్నీ ఒకే చోట లేవు, లేవని చెప్పడం కంటే లేకుండా చేశారు. అలా చేయకపోతే, వాళ్ల మనుగడ సాగదు. కులాలవారీగా పల్లె విడిపోయే ఉంటుంది, ఉండాలి, ఉండేట్లు చేస్తున్నారు.

పల్లెకు చివరిలో కింది వైపు దళితుల గుడిసెలు ఉన్నాయి. మిట్ట ప్రాంతానికి వెళ్లాలని, మిట్ట మీద గుడిసెలు కట్టుకోవాలని, మోరి నీళు పారే చోట బతకకూడదని ఆశ, కోరిక, ఆశయం, పోరాటం. వంకగడ్డకు చాకలి పాపులమ్మ కుటుంబం, వాళ్ల గుడిసెకు కాస్త దూరంలో మాల, మాదిగ, ఇతర కులస్తుల గుడిసెలు ఉన్నాయి. పాపులమ్మ ఇంటి పేరు చాకలి కాదు సమాజం రజకులకు ఇచ్చిన పేరు.

నాలుగు రోజుల నుండి వర్షం కారణంగా పాపులమ్మ వంకకు వెళ్లలేదు. వంకకు వెళ్లకపోవడం వల్ల పాచిపోయిన సద్దికూడు వాసనలా వేముల పల్లె గుడిసెలు. పాపులమ్మ కుటుంబం లేకపోతే పల్లెలో ఉతికిన, ఇస్త్రీ చేసిన బట్టలను వేసుకునే అవకాశం ఎవరికీ ఉండదు.

వేముల సర్పంచ్ కొండారెడ్డి, రామాలయ పూజారి స్వామి, చిల్లర దుకాణం పెద్ద కోటయ్య, ఆఖరికి దేవాలయంలో ఉన్న సీతా–రాములు కూడా ఉతికిన బట్టలు వేసుకోక నాలుగు రోజులయ్యింది.

వర్షం తగ్గింది కనుక పాపులమ్మ, ఆదెన్న, కూతురు గంగా కలిసి గుడిసెల నుండి బట్టలు తీసుకొచ్చుకోడానికి నాలుగు గాడిదెలతో బయలుదేరారు. గాడిదలు శ్రమకు మారుపేరు అయినప్పటికీ వాటిని తక్కువ చూపుతోనే సమాజం చూసింది. శ్రమ చేసే జంతువులకు, వ్యక్తులకు విలువ కల్పించడంలో, గౌరవించడంలో సమాజం చిన్నచూపే చూసింది.

ఆదెన్న రెండు గాడిదెలను తోలుకొని స్వామి ఇంటికి వెళ్లాడు. పాపులమ్మ, గంగా పల్లెలోని దళితుల, ఇతర కులస్తుల గుడిసెలకు వెళ్లారు.

మొదట బాపనోళ్ల, రెడ్ల బట్టలు ఉతికిన తర్వాతే మిగిలిన వాళ్ల బట్టలు ఉతకాలి. బాపనోళ్ల బట్టలను, దళితుల బట్టలను కలిపి మూట కట్టకూడదు, ఉతకకూడదు. ఉతికితే పాపం, నేరం, అన్యాయం, అధర్మం, దేవుడు శిక్షిస్తాడు, దేవుడి సేవకులు దాడులు చేస్తారు. అందుకే పాపులమ్మ, ఆదెన్న వేరు వేరుగా సద్ది బట్టలు తెచ్చుకోడానికి వెళ్లారు.

బాపనోళ్ల, దేవుడి బట్టలను వేరుగా ఉతకాలి, అలా ఉతకకపోతే పాపులమ్మ కుటుంబానికి శిక్ష పడుతుంది. అందరి బట్టల్లా కాకుండా శుభ్రంగా, భయంగా, భక్తిగా, బానిసత్వంతో ఉతకాలి.

మరకలు కనపడితే డబ్బు తగ్గుతుంది, డబ్బు తగ్గితే ఇంట్లో గడవడం కష్టమౌతుంది. అందరి కంటే స్వామే డబ్బు ఎక్కువగా ఇస్తాడు. శ్రమ చేసినందుకు కూలి ఇచ్చినట్టు కాకుండా అడుక్కుతినేవారికి బిచ్చం వేసినట్టుగా, కుల ఆధిపత్యాన్ని చూపించుకోడానికి, తనలో దయ, జాలి, కరుణ, సహాయగుణం ఉన్నాయని గొప్పగా ప్రచారం చేసుకోడానికి.

స్వామిని అందరూ బాపనయ్య అనే పిలుస్తారు. పల్లె సర్పంచ్ తప్పా ఎవరూ పేరుతో పిలిచే అధికారం, స్వేచ్ఛ, చనువు లేవు, లేకుండా చూసుకుంటున్నాడు. స్వామి దర్పం, గర్వం, అహంకారం గుడిలోని విగ్రహాలకు కూడా లేదు, రాదు.

స్వామి ఇంట్లోకి ఆదెన్న వెళ్లకూడదు, వెళ్తే.. మట్టు, మైల ఎన్నో ఎన్నెన్నో. సర్పంచ్ కొండారెడ్డికి మాత్రమే స్వామి ఇంటి మొదటి గదికి వెళ్లే అవకాశం ఇచ్చాడు. అది కూడా సర్పంచ్ మీద గౌరవంతో కాదు తనకున్న అధికారం, డబ్బు కారణంగా. మిగిలినవాళ్లు స్వామి ఇంటికి ఉన్న పెద్ద వరండాలో దూరంగా తల దించి, చేతులు కట్టుకొని, భుజాలు వంచుకొని, నడుములు విరిగిన వాళ్లలా మాట్లాడాలి. స్వామి ముఖాన్ని నేరుగా చూసే ధైర్యం దళితులకు, ఆదెన్నకు లేదు. ధైర్యం చేస్తే స్వామి కాకుండా రాముల వారు మాట్లాడుతారు, శపిస్తారు, ఇంకేమైనా చేసే అవకాశం లేకపోలేదు.

రామాలయ రాముడిని దర్శించుకునే భాగ్యం గొప్ప కులాల వారికే ఉంది, ఉండేలా చేశారు. మిగిలినవాళ్లు ఆలయం బయట నుండే దండం పెట్టుకోవాలి. అదే పల్లె ఆచారం, సంస్కృతీ, ఆనవాయితీ, సంప్రదాయం, పవిత్రత. అవన్నీ రాజ్యాంగం కల్పించలేదు, పల్లెలో చాలామందికి రాజ్యాంగం అంటే ఏమిటో తెలియదు, తెలిసే అవకాశం లేదు, తెలిసినవారు తెలియజేయరు. తెలియజేస్తే ఏమౌతుందో వాళ్లకు తెలుసు. తెలిసి తెలిసి ఎవరైనా గుంత తవ్వుకుంటారా!?

స్వామి ఇంటి వరండా గేటు ముందు ఆదెన్న చేతులు కట్టుకొని కూర్చున్నాడు. స్వామి దగ్గర పనిచేసే సావిత్రి ఇంట్లోకి వెళ్లి సద్ది బట్టలను తెచ్చి కుప్పగా ఆదెన్న ముందు వేసింది. బట్టలన్నీ రెండు మూటలుగా కట్టుకొని గాడిద మీద కట్టాడు. సావిత్రి ఇచ్చిన డబ్బును డ్రాయర్ జోబీలో పెట్టుకొని మిగిలిన బాపనోళ్ల ఇళ్లకు వెళ్లి బట్టలు సేకరించుకున్నాడు.

దళిత వీధిలో పాపులమ్మను ప్రేమగా పలకరిస్తారు, ఇళ్లలోకి రానిస్తారు, వండుకున్నది పెడతారు, గంగను ముద్దాడుతారు. గంగకు తల్లితో కలిసి దళిత వీధికి వెళ్ళడమంటే ఇష్టం.

దళిత వీధుల్లో అంటరానితనం, బానిసత్వం, వివక్ష లేవు. అందుకే తండ్రితో కలిసి మిట్ట మీదున్న మిద్దెలకు, మాడీలకు గంగ వెళ్లదు.

చాలా నెలల క్రితం తండ్రి ఆదెన్నతో కలిసి బాపనోళ్ళ ఇళ్లకు వెళ్లినప్పుడు జరిగిన సంఘటన కారణంగా ఎప్పుడూ అటువైపు వెళ్లకూడదని గంగ నిర్ణయించుకుంది.

స్వామి కొడుకు చిన్న బాపనయ్య ఇంటి వరండాలో బొమ్మలతో ఆడుకుంటూ మెట్ల మీద నుండి కిందపడబోతే గంగ ఎత్తుకుంది. అది చూసిన స్వామి కోపంతో ఊగిపోయాడు, ఆవేశంతో రగిలిపోయాడు, అగ్గిలా చెలరేగాడు. మాడి మసైపోయుంటే బాగుండేది.

నా కొడుకు చనిపోయినా పర్వాలేదు కానీ నువ్వెందుకు ముట్టుకుంటావు? పిల్లవాడి నెత్తి మీద పసుపు నీళ్లను కుమ్మరించాడు. భార్యను పిలిచి పిల్లవాడి బట్టలు విప్పి గంగ ముఖం మీద విసిరేయమన్నాడు. మలినపడిన బిడ్డను పసుపు నీళ్లతో సుద్ది చేశాడు కానీ బుద్ధిని దేనితో శుభ్రం చేసుకోగలడు?

స్వామి భార్య పేరు ఎవరికీ తెలియదు, పల్లెలో అందరూ అమ్మయ్య అనే పిలుస్తారు. పిల్లవాడి బట్టలను విప్పి గంగ, ఆదెన్న ముఖం మీద విసిరింది. ఇంకోసారి ఈ పనికిమాలిన దాన్ని ఇంటికి తెస్తే కాళ్లు, చేతులు విరగ్గొడతానని హెచ్చరించడమే కాకుండా బట్టలు ఉతకడానికి డబ్బు లేదు గిబ్బు లేదని చీవాట్లు పెట్టింది.

ఆరోజు జరిగిన సంఘటన వల్ల భయంతో గంగకు జ్వరం వచ్చింది. అప్పటి నుండి తండ్రితో గంగను పంపకుండా పాపులమ్మ దళిత వీధికి తీసుకువెళ్తోంది.

దళిత గుడిసెలన్నీ తిరిగి, అందరి దగ్గర బట్టలను సేకరించి, గాడిదెల మీద కట్టుకొని గుడిసెకు చేరుకుంది. గుడిసె ముందు తాటాకులతో కట్టిన పెద్ద పందిరి చల్లని నీడనిస్తుంది. గుడిసెకి కుడివైపు కాలువ లాంటిది ఉంది. అప్పుడప్పుడు కాలువ గుండా ఆదెన్న ఇంటి వెనుక ఉన్న వంకలోకి వెళ్తుంటాడు. ఇంటి బయట ఒకవైపు సద్ది బట్టలు, మరోవైపు ఉతికిన బట్టల మూటలను ఎత్తుగా, కుప్పగా సర్దారు.

బట్టలు ఉతకడం మాత్రమే కాకుండా ఇస్త్రీ కూడా చేయాలి. కుటుంబం మొత్తం దినం మార్చి దినం చాకిరేవుకు వెళ్లి బట్టలు ఉతుకుతారు. ఒకవేళ తక్కువ బట్టలుంటే పాపులమ్మ తన తల్లి సుబ్బక్కను వెంట తీసుకెళ్తుంది.

పాపులమ్మ పుట్టినప్పుడే తండ్రి చనిపోయాడు. తల్లి సుబ్బక్క తప్పా మరెవరూ లేరు. అందుకే అల్లుడి ఇంట్లోనే సుబ్బక్క ఉంటోంది. బట్టలను ఇస్త్రీ చేసే పని సుబ్బక్కే చూసుకుంటుంది. సుబ్బక్క లావుగా, నల్లగా, రూపా యంత బొట్టు పెట్టుకుంటుంది. ఎప్పుడైనా పండుగలు, పబ్బాలు ఉంటే ఆదెన్న, పాపులమ్మ కూడా ఇస్త్రీ చేస్తారు.

గుడిసె మొత్తం బట్టల మూటలతో సందు లేకుండా ఉంది. ఎటు చూసినా కుట్టలు కుట్టలుగా బట్టల మూటలే. వర్షం పడే ముందే రోజే చాకిరేవుకు వెళ్లి బట్టలు ఉతికి గుడిసె ముందు మూటలు కట్టి పెట్టుకున్నారు. వాన పడకపోయుంటే ఇస్త్రీ చేసి, బట్టలను ఇచ్చేసేవాళ్లు. వాన వల్ల బట్టలన్నీ తడిశాయి. మళ్లీ ఉతికి, ఇస్త్రీ చేయాల్సిందే.

భార్యాభర్తలు గుడిసెకు చేరుకునేలోపు తడిసిన బట్టలను సుబ్బక్క ఒక వైపుకు సర్దింది. స్వామి, బాపనోళ్ల మూటల కోసం ప్రత్యేకంగా ఇంటి ముందు అరుగు ఉంది. అరుగు మీదే సద్దిబట్టల మూటలు ఉంచుతారు. ఉతుక్కొని తెచ్చిన తర్వాత కూడా విడిగా పెడతారు. బాపనోళ్ల బట్టలను ఒకరోజు విడిగా ఇస్త్రీ చేసి, వెంటనే వాళ్ల ఇళ్లకు చేరుస్తారు.

బాపనోళ్ల బట్టలను ఉతికిన తర్వాత ఎక్కువసేపు ఇంట్లో పెట్టుకోరు. వేరే బట్టల్లో కలుస్తాయని, అంటు బట్టలు, చిన్నపిల్లల మురికిబట్టలు ఉంటాయి కాబట్టి వీలైనంత త్వరగా బాపనోళ్ల బట్టలు ఉతికి ఇచ్చేస్తారు. బాపనోళ్ల బట్టలు గుడిసెలో ఉంటే పాపులమ్మ, ఆదెన్నలకు ఊపిరి ఆడదు. ఉక్కగా, ఆందోళనగా, కంగారుగా, భయంగా ఉంటుంది.

బాపనోళ్ల బట్టలు ఉతకడానికి ఒకరోజు విడిగా చాకిరేవుకు వెళ్తారు. బాపనోళ్ల బట్టలు తక్కువగా ఉంటే, ఉదయం బాపనోళ్ల బట్టలను ఉతికి, మధ్యాహ్నం నుండి సర్పంచ్, పెద్ద కులాల బట్టలను ఉతుకుతారు. అయితే బాపనోళ్ల బట్టలను, ఇతర పెద్ద కులాల బట్టలను కలిపి మూటలు కట్టరు. బాపనోళ్ల బట్టలు గుడిసెలో ఉంటే గుండెల మీద గునపం ఉన్నట్లే. మొదట బాపన భారాన్ని దింపుకోవాలని కుటుంబం మొత్తం బాపనోళ్ల బట్టల పని మీద ఉంటుంది.

@@@

పాపులమ్మ, ఆదెన్నలకు పెళ్లి జరిగి పది సంక్రాంతులు ముగిశాయి. పెళ్లి జరిగిన రెండేళ్లకు గంగ పుట్టింది. గంగ పుట్టినప్పటి నుండి పిల్లల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు కానీ పాపులమ్మ గర్భవతి అవ్వలేకపోయింది.

పసరు మందు, మూలికల మందు, నాటుమందు లాంటివి చాలా రకాల మందులను వాడింది కానీ గర్భవతి అవ్వలేదు. పిల్లల కోసం పల్లెలో ఉన్న పోలేరమ్మను మొక్కుకుంది. రామాలయం బయట నుండే రాముడికి వేల వేల దండాలు పెట్టుకుంది. స్వామి మంత్రించి ఇచ్చిన తాయెత్తును కట్టుకుంది. ఎన్ని చేసినా మళ్లీ గర్భవతి కాలేకపోయింది.

పాపులమ్మ జాతకంలో ఒక బిడ్డే ఉందని, మరో బిడ్డ పుట్టాలంటే వందమందికి భోజనాలు పెట్టాలని, ఆ యాగం, ఈ యాగం చేయాలని.. స్వామి ఏవేవో కథలు చెప్పాడు. అవన్నీ చేసే స్థోమత లేక ఊరికే ఉండిపోయారు. స్వామి కథలు ఎన్నో చెప్తాడు కానీ వాటికి ఆధరాలు ఉండవు. ఈ సమాజం ఆధారాల కోసం వెతుకుతూనే ఉంది. ఎంతమంది పిల్లలుంటే అంత విలువ. పిల్లలు లేనివాళ్లది ఒకరకమైన బాధైతే, ఒక బిడ్డ ఉన్నవాళ్ల బాధలు వర్ణనాతీతం. తమ బిడ్డ ఒంటరిది అవుతుందని పాపులమ్మ, ఆదెన్న కుళ్లి కుళ్లి ఏడ్చేవారు. పైగా పల్లె ప్రజలు తలో మాట అంటూ ఉండటం పాపులమ్మకు నచ్చేది కాదు.

ఆడపాపకు అన్నో, తమ్ముడో లేకపోతే ఎలా? ఒంటిది ఎలా బతుకుతుంది? తోడుగా చెల్లో, అక్కో లేకుండా పాయేనని కొందరు చెవులు కొరుక్కున్నారు. మరికొందరు పాపులమ్మతో నిష్ఠూరంగానే అన్నారు. ఆడపిల్లకు అన్నా, తమ్ముడు కావాలి మరి మగపిల్లాడికి? చెల్లి, అక్క అవసరం లేదు. పైగా కూతురు, చెల్లి, అక్క, తల్లి భారం, నష్టం, వృథా, అనవసరం. కడుపులో పడగానే హత్య చేయాలి, పొరపాటున పుడితే వడ్ల గింజ వేసి చంపాలి. ఇప్పుడు ఆడపాపకు ఎవరి సహాయం, సహారా అవసరం లేదు, రాకుండా పెంచాలి.

(మిగతా వచ్చేవారం)



జాని తక్కెడశిల
7259511956



# చిత్తు చిత్తుల బొమ్మ... శివుని ముద్దాల గుమ్మ

చిత్తు చిత్తుల బొమ్మ... శివుని ముద్దాల గుమ్మ బంగారు బొమ్మ ధరికేనమ్మో... ఈ వాడలోనా... తెలంగాణ నడిబొడ్డున ప్రతిధ్వనించే ఈ మధు- రమైన పంక్తులు బతుకమ్మ వేడుకకు నాంది పలుకుతున్నాయి. కాలం, సంస్కృతి, భాషలకు అతీతంగా సాగే పండుగ బతుకమ్మ స్త్రీల చిరకాల స్ఫూర్తికి, ప్రకృతి అందాలకు నిదర్శనం.తెలంగాణా రాష్ట్రానికే ప్రత్యేకమైన బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు అన్ని వయసుల మహిళలు జరుపుకునే పూల మహోత్సవం. ఇది గౌరీ దేవిని గౌరవించే సమయం, శ్రేయస్సు కోసం దీవెనలు కోరడం మరియు కలిసి ఉన్న ఆనందంలో ఆనందించండి. పండుగ యొక్క ప్రాముఖ్యత స్త్రీలను వారి మూలాలు, వారి సంప్రదాయాలు మరియు వారు ఇంటికి పిలిచే భూమితో అనుసంధానించే సామర్థ్యంలో ఉంది.

బతుకమ్మ పండుగ తెలంగాణలోని మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. తొమ్మిది రోజుల పండుగలో ప్రతి రోజు ప్రకృతి మరియు జీవితంలోని విభిన్న కోణాలకు ప్రతీకగా ఒక నిర్దిష్ట రకమైన పూల అమరికకు అంకితం చేయబడింది. నుండి ప్రారంభించండి

- ఎంగిలి పూల బతుకమ్మ : పండుగ సరళమైన ఇంకా సొగసైన ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమవుతుంది/ప్రారంభమవుతుంది, ఇక్కడ ఇంటిలోని మహిళలు సరైన భోజనం (ఎంగిలి) చేసి, తక్కువ సంఖ్యలో సున్నితమైన పుష్పాలను పొంది, అమ్మవారి ఆశీర్వాదం కోసం వాటిని ఏర్పాటు చేస్తారు. ప్రకృతి మరియు గౌరీ దేవి కూడా.
- అటుకుల బతుకమ్మ : రెండో రోజున అటుకుల (పోహా)ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు, అందుకే దీనిని అటుకుల బతుకమ్మ అంటారు. ఈ రోజు పండుగ క్రమంగా పురోగమించడం మరియు భక్తి ప్రపత్తులను సూచిస్తుంది.
- ముద్దపప్పు బతుకమ్మ : మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మకు అంకితం చేస్తారు, ఇక్కడ పూల అమరికను అలంకరించి ముద్దపప్పు (వండిన పప్పు) నైవేద్యంగా సమృద్ధి మరియు సమృద్ధిని సూచిస్తుంది.
- నానబియ్యం బతుకమ్మ : నానబియ్యం బతుకమ్మ నాల్గవ రోజును సూచిస్తుంది, ఇది సంతానోత్పత్తి మరియు మంచి పంటను సూచించే పువ్వులు మరియు ధాన్యాల యొక్క ప్రత్యేకమైన అమరికను కలిగి ఉంటుంది.
- అట్ల బతుకమ్మ : ఐదవ రోజు, అట్ల బతుకమ్మను అట్లా (బియ్యం పిండితో చేసిన సాంప్రదాయ తెలుగు వంటకం)తో అలంకరించిన పూల అమరికతో జరుపుకుంటారు, ఇది ఆహారం మరియు పోషణ మరియు శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
- అలిగిన బతుకమ్మ : ఆరవ రోజున, అలిగిన బతుకమ్మను ఆచరిస్తారు, ఇక్కడ చెక్క పలకపై పుష్పాలంకరణను ఉంచుతారు, ఇది మహిళల బలాన్ని మరియు దృఢత్వాన్ని సూచిస్తుంది. **(మిగతా 8వ పేజీలో)**





(7వ పేజీ తరువాయి)

- వేపకాయల బతుకమ్మ : ఏడవ రోజు, వేపకాయల బతుకమ్మ, వేపకాయ (వేప పండు) ఆకారంలో బియ్యం పిండితో నైవేద్యాలు తయారు చేస్తారు, వేప ఆకులతో పుష్పాలంకరణ, శుద్ధి మరియు స్వస్థతకు ప్రతీక.
- వెన్నెల ముద్దల బతుకమ్మ : ఎనిమిదవ రోజు, వెన్నెల ముద్దల బతుకమ్మను జరుపుకుంటారు, ఇక్కడ చంద్రుడిని మరియు దాని శీతలీకరణ ప్రభావాన్ని సూచించే బియ్యం బంతులతో పూల అమరికను అలంకరించారు.
- సద్దుల బతుకమ్మ : చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ ముగింపు. అత్యంత విస్తృతమైన మరియు అందమైన పూల అమరిక సృష్టించబడింది మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాడటానికి, నృత్యం చేయడానికి మరియు ప్రార్థనలు చేయడానికి దాని చుట్టూ గుమిగూడారు. బతుకమ్మను సమీపంలోని నీటి ప్రదేశంలో నిమజ్జనం చేస్తారు, ఇది జీవిత చక్రం మరియు దేవత తన స్వర్గధామానికి తిరిగి రావడాన్ని సూచిస్తుంది.

తొమ్మిది రోజుల వేడుకలు సాంప్రదాయ స్పర్శను కలిగి ఉండటమే కాకుండా లోతైన శాస్త్రీయ ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంటాయి. వర్షాకాలం చివరి భాగంలో జరుపుకునే ఈ పండుగలో నిర్దిష్ట సమూనాలో రంగురంగుల పువ్వుల అమరిక ఉంటుంది. బతుకమ్మలో ఉపయోగించే తంగేడు , బంతి , చామంతి మరియు గుమ్మడి వంటి పువ్వులు వాటి ఔషధ గుణాలు మరియు పర్యావరణ ప్రయోజనాల కోసం జాగ్రత్తగా ఎంపిక చేయబడ్డాయి.

తంగేడు కరువు నిరోధకతకు ప్రసిద్ది చెందింది, తంగేడు పువ్వులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని సాంప్రదాయకంగా ఆయుర్వేద వైద్యంలో వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. బతుకమ్మలో తంగేడును చేర్చడం వల్ల నీటి వనరులను శుద్ధి చేస్తుందని నమ్ముతారు, అయితే బంతి పువ్వులు వాటి ఔషధ గుణాలకు, ముఖ్యంగా చర్మ వ్యాధులకు ప్రసిద్ధి చెందాయి.

చామంతి పువ్వులు వాటి యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాల కోసం సాంప్రదాయ వైద్యంలో తరచుగా ఉపయోగించబడతాయి. ఇవి చర్మాన్ని శాంతపర చడానికి మరియు వైద్యం చేయడంలో సహాయపడతాయని నమ్ముతారు. చివరగా, గుమ్మడి, హిందూమతంలో అపారమైన మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ చెట్టు యొక్క ఆకులు గాలిని శుద్ధి చేస్తాయి మరియు ఔషధ గుణాలను కలిగి ఉన్నాయని నమ్ముతారు.

వాటి వ్యక్తిగత ప్రయోజనాలకు మించి, ఈ పువ్వులు కలిపితే, బతుకమ్మలో సూక్ష్మ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ఈ పువ్వుల కుళ్ళిపోవడం వల్ల నేల సుసంపన్నం అవుతుంది మరియు ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రక్రియ బతుకమ్మను నిమజ్జనం చేసే నీటి వనరులను శుద్ధి చేయడంతోపాటు నీటి నాణ్యతను మెరుగుపరు-స్తుంది. బతుకమ్మ కేవలం సాంస్కృతిక వేడుక కాదుబీ ఇది తరతరాలుగా వస్తున్న శాస్త్రీయంగా మంచి అభ్యాసం. ఈ పండుగ మానవులు మరియు ప్రకృతి మధ్య లోతైన సంబంధాన్ని హైలైట్ చేస్తుంది, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల జీవన విధానాన్ని ప్రదర్శిస్తుంది.

"ఆలయాన్ని సందర్శించే మహిళలు తన సోదరీమణులలాంటి వారని, అత్యంత గౌరవం మరియు భద్రతకు అర్హులని శ్రీ గౌడ్ తన లోతైన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. "

**బోరబండ సున్నం చెరువు:** భక్తికి స్వర్గధామం / బోరబండ సున్నం చెరువు: భక్తికి కేంద్రం

బతుకమ్మ వైభవానికి సాక్ష్యమిచ్చే అనేక ప్రాంతాలలో, బోరబండ సున్నం చెరువు సంప్రదాయం మరియు భక్తికి దీపస్తంభంగా నిలుస్తుంది. ఈ నిర్మలమైన సరస్సు, చుట్టూ పచ్చని చెట్లతో, ఉత్సవాలకు సుందరమైన నేపథ్యాన్ని అందిస్తుంది. ప్రతి సంవత్సరం, సరస్సు సమీపంలో ఉన్న కట్ట మైసమ్మ ఆలయం బతుకమ్మ సందర్భంగా కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుంది.



2002లో ఆలయాన్ని నిర్మించిన ఆలయ ధర్మకర్త జూలూరి రఘు రాజ్ గౌడ్ మరియు సంధ్యా రాణి వేడుకల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బతుకమ్మ ఆఖరి రోజున వారు ఆలయంలో ఉండడం వల్ల హైదరాబాద్‌కు చెందిన జూలూరి రఘు రాజ్ గౌడ్ మరియు సంధ్యా రాణి దంపతులు తమ స్థానిక సంస్కృతిని కాపాడుకుంటూ తమ స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. "

భక్తులు. జూలూరి. సంధ్యా రాణి రఘు రాజ్ గౌడ్ సంజ్ఞ, ఆశీస్సులు మరియు శ్రేయస్సుకు ప్రతీకగా నిలిచే ఈ అందమైన బతుకమ్మలతో చెరువు కట్ట వద్దకు వచ్చే మహిళలందరికీ పసుపు కుంకుమ (సాంప్రదాయ శుభ చిహ్నం) అందించి , ఉత్సవాలకు స్వర్గీయ కృపను జోడించారు.

"జూలూరి రఘు రాజ్ గౌడ్ మరియు సంధ్యా రాణి పస్పు కుంకమ్మ సంప్రదాయాన్ని పరిచయం చేయడం ద్వారా వారి సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నించారు, దానిని సమాజానికి పంపిణీ చేశారు "

**(మిగతా 9వ పేజీలో)**





### పాటలు మరియు నృత్యాల సింఫనీ

బతుకమ్మ సందర్భంగా సున్నం చెరువు వద్ద విద్యుత్ వాతావరణం నెలకొంది. వంటి సంప్రదాయ పాటలు పాడుతూ అందంగా అలంకరించిన బతుకమ్మ చుట్టూ అన్ని వర్గాల మహిళలు గుమిగూడారు.

**ఇద్దరు అక్కా చెల్లెలు ఉయ్యాలో ఒక్క ఊరికి ఇచ్చే ఉయ్యాలో**
**ఒక్కడే మాయమ్మ ఉయ్యాలో వచ్చన్నా పోడు ఉయ్యాలో**
**ఎట్లొత్తు చెల్లెలా ఉయ్యాలో... ఎరద్దమాయె ఉయ్యాలో**

మరియు మనోహరమైన బతుకమ్మ నృత్యాన్ని ప్రదర్శించారు. పువ్వుల రంగురంగుల రంగులతో, శ్రావ్యమైన రాగాలతో, ఆడవాళ్ల నవ్వులతో గాలి నిండిపోయింది.

తీర్మానం


బోరబండ సున్నం చెరువులో జరుగుతున్న బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం. ఇది స్త్రీత్వం, స్వభావం మరియు సాంప్రదాయం యొక్క శాశ్వతమైన ఆత్మ యొక్క వేడుక.

జూలూరి రఘు రాజ్ గౌడ్ మరియు సంధ్యా రాణి వంటి ప్రఖ్యాత వ్యక్తులు పాల్గొనడం ఉత్సవాలకు ఒక ప్రత్యేక కోణాన్ని జోడిస్తుంది, వారిని మరింత గుర్తుండిపోయేలా చేస్తుంది. పండుగ ముగిసే సమయానికి, బతుకమ్మ యొక్క ఆత్మ ప్రజలను ప్రేరేపించడం మరియు ఐక్యం చేయడం కొనసాగిస్తుంది, ఈ పురాతన సంప్రదాయం రాబోయే తరాలకు జీవించేలా చేస్తుంది.

“ వారి అచంచలమైన నిబద్ధత ద్వారా, శ్రీ మిసెస్ రఘు రాజ్ వారి స్థానిక వారసత్వాన్ని పునరుద్ధరించడంలో మరియు అందరికీ స్వాగతించే స్థలాన్ని సృష్టించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ”

### పాటల రూపంలో..

ఓ బతుకమ్మ పాట ఆసక్తికరమైన కథను చెబుతున్నది. చిన్నమ్మ ఒక దేశపు రాజు చిన్నకోడలు. ఆ రాజు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండేవారు. ప్రతి గామంలో చెరువు ఉండేది. ఒక సంవత్సరం భారీ వర్షాలు పడి చెరువు నిండిపోయింది. గండిపడే పరిస్థితి ఏర్పడింది. ఊరివాళ్లంతా మరమ్మతు చేయడానికి ప్రయత్నించారు. కానీ, సాధ్యం కాలేదు. మైసమ్మను ప్రార్థిస్తే కట్ట నిలుస్తుందని, గండి పడదని గ్రామ పెద్దలు చెప్పారు. అయితే మైసమ్మ కోర్కెలు తీర్చాలని షరతు పెట్టారు. కట్టను నిలపడానికి గొర్రెల సంపదనంతా ఇస్తానని రాజు మొక్కుకున్నాడు. కానీ మైసమ్మ తన దగ్గర కూడా గొర్రెల మంద ఉందని జవాబిచ్చింది. ఏది ఇస్తానన్నా.. అవన్నీ తన దగ్గర ఉన్నాయని దాటవేస్తుంది. చివరికి రాజు తన తల్లిదండ్రులను, అత్తమామలను, అన్నావదినలను, అక్కాబావలను, పెద్దకొడుకు, కోడలును ఇస్తానని మొక్కుకొన్నాడు. అయినా మైసమ్మ తృప్తి చెందలేదు. చివరికి చిన్న కోడలును ఇస్తాననగానే మైసమ్మ సరేనంది. 'చిన్న కోడల్నిస్తే ఉయ్యాలో కట్ట నిలిపే మైసు ఉయ్యాలో' అనగానే చెరువు



స్పందిస్తుంది.

**ముసిముసి నవ్వుతూ ఉయ్యాలో**
**మూడడుగులాపె ఉయ్యాలో,**
**ఎగిసిపడి నవ్వుతూ ఉయ్యాలో,**
**ఏడడుగులాపె ఉయ్యాలో,**
**పకపకా నవ్వుతూ ఉయ్యాలో**
**పదడుగులాపె ఉయ్యాలో**

..అట్లా కట్టమైసమ్మ కట్టను తెగకుండా ఆపుతుంది. ఇంటికి వెళ్లగానే.. చిన్న కోడలికి ఏ విషయం చెప్పకుండా చెరువుకు వెళ్లి నీళ్ల తెమ్మని పురమాయిస్తాడు. ఆమె బిందె తీసుకొని వెళ్తుంది. ఆమె వెంట రాజు కూడా వెళ్తాడు. చెరువులో ఎంతలోతుకు వెళ్లినా బిందె మునుగదు. దాంతో మామ 'ముందుకు పోయి ముంచు' అనడంతో చెరువు మధ్యలోకి వెళ్తుంది. అక్కడ బిందెతో పాటు ఆమె కూడా మునిగి పోతుంది.

**బొడ్డెమ్మనయి ఉయ్యాలో**
**నీబిడ్డనైత ఉయ్యాలో**
**తంగేడు పూలల్ల ఉయ్యాలో**
**తల్లినయి వస్త ఉయ్యాల**
**కలువపూలల్ల ఉయ్యాలో**
**కలగలసివస్త ఉయ్యాల**
**అన్నిపూలతోటి ఉయ్యాలో**
**ఆడుకొనిపోత ఉయ్యాల**

అని పాడుతూ పూర్తిగా కనిపించకుండా పోతుంది. ఆమె మునిగిన చోట నీళ్లలో తేలుతూ పూలు కనిపిస్తాయి. ఊరికోసం ప్రాణత్యాగం చేసిన చిన్నమ్మను ఊరు ఊరంతా కలకాలం పూలల్లో పూవులా.. బతుకమ్మ అని కొనియాడినట్లు తెలుస్తుంది. ఒకటా రెండా.. అనేక కథలు, అనేకానేక గాథలు. అన్నీ ఆ పండుగ విస్తృతిని తెలిపేవే! ఇదొక చారిత్రక, సామాజిక, ఆధ్యాత్మిక ఉత్సవమనే విషయాన్ని చాటి చెప్పేవే! కొందరికి అక్క, కొందరికి అమ్మ, కొందరికి శక్తి స్వరూపిణి, కొందరికి చెల్లె.. మొత్తంగా బతుకమ్మ అనుబంధాల అధిదేవత.

### సుల్తానుల నుంచి నిజాముల వరకు..

గోల్కొండ కుతుబ్‌షాహీల కాలంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలుస్తున్నది. హోలీ, దీపావళి, వసంత పంచమి మొదలైన పండుగలతోపాటు బతుకమ్మ పండుగకు కూడా ప్రభుత్వం సెలవులు ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇబ్రహీం కుతుబ్‌షా తన రచనలో గ్రామ గ్రామాన హిందువులు బతుకమ్మను ఆడినట్లు తెలిపాడు. ఆయన మంత్రిగా, ఆస్థాన కవిగా, మిత్రునిగా ఉన్న నేబతి కృష్ణమంత్రి రచించిన 'రాజనీతి రత్నాకరం'లోనూ బతుకమ్మ ప్రస్తావన ఉంది. ఆసఫ్‌జాహీలు కూడా ఇదే సంప్రదాయాన్ని కొనసాగించారు. తూము రామచంద్రారెడ్డి, వేముల రామభట్టు కవులు నాటి ప్రజల యథార్థ జీవన గాథలను, సాంఘిక పరిస్థితులను ప్రజల జీవన చరిత్రను గేయాలుగా రచించారు. అందులో కూడా బతుకమ్మ పాటలు, పండుగ విశేషాలు కనిపిస్తాయి.




**జూలూరి భార్గవి సరస్వతి**
**హైదరాబాద్ – 90006 56969**

వార్నీ.. కండోమ్ చుట్టూ కోర్టు డ్రామా ఏంట్రా బాబూ.. ఓహో!! కథని ఇలా కూడా చెప్పొచ్చా? సినిమాని ఇలా కూడా తీయొచ్చా?? ఫ్యామిలీ ఆడియన్స్‌కి ఇలా కూడా కనెక్ట్ చేయొచ్చా?? అని ఆలోచనలో పడేట్టు చేసింది సుహాస్ తాజా చిత్రం 'జనక అయితే గనక'. పండుగ పూట ఇంటిల్లిపాదీ హాయిగా నవ్వుకునేట్టు చేసి.. మనసుల్ని తాకే భావోద్వేగాన్ని పంచింది. పెళ్లై పిల్లల్ని కనాలా? వద్దా అని డౌటానుమానంలో ఉన్న నేటి తరానికి వినోదాత్మక సందేశాన్ని ఇచ్చారు. దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్ర విజయంపై ఉన్న నమ్మకంతో ముందే ప్రీమియర్ షోస్ వేశారు. మరి ఈ సినిమా ఎలా ఉందో సమీక్షలో చూద్దాం.

ఏమాటకామాట.. 'కండోమ్' అనేసరికి దాన్నో బూతుగా బూతద్దంలో పెట్టి చూస్తుంటాం కానీ.. అసలు కండోమ్‌తో కనెక్షన్ లేకుండా అన్యోన్య దాంపత్యం ముందుకెళ్లడం సాధ్యమా? ఇదో టిపికల్ ఫ్యామిలీ మ్యాటర్ కాబట్టి గుట్టుగా సాగిపోతుంటుంది. ఆ గుట్టులో ఎంత గమ్మత్తు ఉంటుందో.. ఆ పలచని పొరవెనుక ఉన్న తప్పని రాజీ ఎందుకో 'జనక అయితే గనక' చిత్రంలో చూపించారు. 'జనక అయితే గనక' ఈ టైటిల్ ప్రాసకోసమో.. యాస కోసమో పెట్టింది కాదు. కథకి కరెక్ట్ యాప్ట్. జనక (జనకుడు) అంటే తండ్రి అనే అర్థం వస్తుంది. 'తండ్రి అయితే గనక' అనేది అసలు అర్థం.



**కథ :**

అసలు కథ ఏంటో ట్రైలర్‌లోనే చూపించారు. సాధారణ మధ్యతరగతికి చెందిన ప్రసాద్ (సుహాస్)కి పెళ్లై చక్కని భార్య (సంగీర్తన) ఉంటుంది. వీళ్లిద్దరూ చాలా అన్యోన్యంగా ఉంటారు. ఒకరంటే ఒకరికి ఇష్టం ప్రేమ. కానీ ఆ ప్రేమను పిల్లల వరకూ వెళ్లనీయడు ప్రసాద్. పిల్లల్ని కంటే వాళ్లకి బెస్ట్ లైఫ్ ఇవ్వాలని.. తాను కోల్పోయింది తనకి పుట్టే బిడ్డలు కోల్పోకూడదనే ఉద్దేశంతో సేఫ్టీ (కండోమ్) వాడుతుంటాడు ప్రసాద్. అయితే అనుకోకుండా తన భార్య నెలతప్పుతుంది. దాంతో ప్రసాద్.. ఆ కండోమ్ కంపెనీపై కేసు వేసి.. కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోర్టుకి వెళ్తాడు. ఆ కేసు ద్వారా ప్రసాద్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అతని వ్యక్తిగత జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? అతను ఎదుర్కొన్న మానసిక సంఘర్షణ ఏంటి? అన్నదే మిగిలిన కథ.

**విశ్లేషణ:**

ఫ్యామిలీ ఆడియన్స్‌కి చేరువకాలేని ఏ చిత్రం గొప్పచిత్రం కాలేదు. అలాగే ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పించలేని ఏ దర్శకుడూ గొప్ప దర్శకుడు కాలేడు. అందులోనూ 'కండోమ్' చుట్టూ అల్లిన కథ అంటే.. ఫ్యామిలీ ఆడియన్స్ వస్తారా రారా? కనెక్ట్ అవుతుందా లేదా?? అనే అనుమానం రాకమానదు. వాటన్నింటినీ పటాపంచలు చేసి ఫ్యామిలీ ఆడియన్స్‌కే గురిపెట్టి.. 'కండోమ్' చుట్టూ అల్లిన కోర్టు డ్రామాతో మగాళ్లతో పాటు ఆడాళ్లూ థియేటర్స్‌కి వచ్చేట్టు చేశారు. అందరూ మెచ్చేట్టు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల .

సాధారణ మధ్యతరగతి వాడి బతుకు ఎలా ఉంటుంది? పెళ్లైన తరువాత వాడు పడుతున్న పడాల్సిన తిప్పల్ని, ఖర్చుల్ని లెక్కలతో సహా కళ్లకి కట్టారు. వార్నీ.. ఒక్క బిడ్డని కంటే ఇంత ఖర్చుకు సిద్ధపడాలా? అని ఆలోచనలో పడేట్టు చేసి.. ఆ బిడ్డని కనడంలో ఎంత కడుపుతీపి ఉంటుందో హృద్యంగా చూపించారు. అప్పటి వరకూ బిడ్డని కనను అన్నవాడ్నే.. కడుపులో ఉన్న బిడ్డ ద్వారా ఓ తన్ను తన్నించి ఇంత ప్రేమను ఎలా కాదనుకుంటున్నావ్ రా నాన్నా అని అనేట్టు చేశారు. ఆ సీన్‌తో ఖర్చుకి వెనకాడి బిడ్డని వద్దనుకునే వాళ్ల హృదయాల్ని కదిలించేశాడు దర్శకుడు. కోర్టు సీన్లు, పిల్లల ఖర్చుల విషయంలో కొన్ని లాజిక్‌లు మిస్ అయినా కామెడీతో కప్పేశారు. తన రైటింగ్ స్కిల్ చూపించారు.

పెళ్లైన ప్రతి జంట కూడా ఈ కథకి కనెక్ట్ అవ్వడమే కాదు. కూతురు కడుపు పండితే చూడాలనుకునే తల్లి.. తమ వంశాన్ని నిలబెట్టే వారసుడి కోసం ఎదురుచూసే తండ్రి.. పిల్లల్ని కని ఓ మనవడ్నో మనవరాల్నో చేతిలో పెడితే బాగుండని ఎదురుచూసే బామ్మలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయిపోతుంది. కండోమ్ చుట్టూ కథ అల్లి మొత్తంగా మూడు తరాల వాళ్లకి కనెక్ట్ చేసేశారు దర్శకుడు. ప్రశాంత్ నీల్ దగ్గర.. సలార్, కేజీఎఫ్ వంటి చిత్రాలకు రైటర్‌గా పనిచేసిన మాస్ రైటర్ సందీప్ రెడ్డి నుంచి ఇలాంటి సెన్సిటివ్ మ్యాటర్ ఉన్న కథ రావడం విచిత్రమే.

సాధారణంగా కోర్టు డ్రామా అంటే అదో పెద్ద బోరింగ్ ఫ్యాక్టర్. పైగా వాదనలు వాయిదాల మాదిరే సాగితే.. ముందే పెదవివిరుపులు వచ్చేస్తాయి. పెద్ద పెద్ద ప్రకాష్ రాజ్, పవన్ కళ్యాణ్ లాంటోళ్లే అబ్జెక్షన్.. అబ్జెక్షన్ అని ఎంత గట్టిగా అరిచినా.. కోర్టు బల్లను ఎంత గట్టిగా గుద్దినా కూడా అబ్బా ఎంతసేపూ ఈ వాదనలు, వాయిదాలేనా? అనే విసుగు వెంటాడుతుంటుంది. పెద్ద పెద్ద క్రైమ్‌ల విషయంలో జరిగిన కోర్టు వాదనలే బోరింగ్ అనిపించినప్పుడు.. కండోమ్ చుట్టూ కోర్టు డ్రామా అంటే పెద్ద సాహసమే అని చెప్పాలి. 'జనక అయితే గనక' కోర్ట్ రూం ఎపిసోడే కథకి కీలకం. జంధ్యాల స్ఫూర్తిగా ఈ కోర్టు డ్రామాకి కామెడీని జోడించి కండోమ్ అనే బోల్డ్ సబ్జెక్ట్‌లో ఆరోగ్యకరమైన వినోదాన్ని పండించి తొలి చిత్రంతోనే దర్శకుడిగా మంచి మార్కులు సంపాదించారు సందీప్ రెడ్డి. ఎక్కడా అసభ్యతకి తావు ఇవ్వలేదు.

**నటీనటులు:**

ఈ సినిమా షూటింగ్ టైమ్‌లోనే సుహాస్ నిజంగానే తండ్రి అయ్యాడు. అందుకే ఈ కథకి అంతలా కనెక్ట్ అయ్యాడు సుహాస్. భార్య నిండు గర్భిణిగా ఉన్నప్పుడు అతను చేసే సేవలు.. కడుపులోని బిడ్డ తన్నుతున్నప్పుడు అతను పొందే భావోద్వేగంతో నటించడం కాదు.. జీవించేశాడు. అసలు ఈ కథ సుహాస్‌ని తప్ప వేరే వాళ్లని ఊహించుకోలేం. ప్రసాద్ పాత్రలో మరోసారి వెర్సటైల్ యాక్టర్ అనిపించాడు సుహాస్. 'పెళ్లైంది మరి పిల్లల్ని కనడానికి ఏ రోగంరా నా కొడకా'.. అని తండ్రి అడిగినప్పుడు.. అతన్ని స్కూటర్‌పై ఎక్కించుకుని.. హాస్పిటల్ మొదలు.. మెడికల్ కాలేజ్ వరకూ ఖర్చు ఎంత ఉంటుందో లెక్క కట్టి చూపిస్తే ప్రసాద్ తండ్రి గోపరాజుకే కాదు.. సినిమా చూసే ప్రతి తండ్రికీ కళ్లు బైర్లు కమ్ముతాయి. వామ్మో ఇంత ఖర్చు ఉంటుందా? అని. ఇలాంటి సీన్లు సినిమాలో చాలానే ఉన్నాయి. భార్య పక్కన పడుకుని.. ఏమే.. ఏమే అని ప్రసాద్ పిలిచే పిలుపులో మనల్ని మనం వెతుక్కుంటాం. బిడ్డని కానాలనే ఆశ ఉన్నా.. ఖర్చుల్ని భరించలేని స్థితిలో తప్పక సేఫ్టీ వాడే సీన్ చాలామందికి కనెక్ట్ అవుతుంది. వాళ్లని వాళ్లు తెరపై చూసుకున్నట్టు అనిపిస్తుంది చాలా సీన్లలో.

ఈ సినిమాలో హీరోయిన్ సంగీర్తన ని ఏమే ఏమే అని పిలుస్తాడు ప్రసాద్. అదే ఆమె పేరు. ఏదైనా మా ఆయన చూసుకుంటాడు అని.. భర్తకి అండగా నిలిచే భార్య పాత్రలో ఒదిగిపోయిందామె. లాస్ట్ కోర్ట్ సీన్‌లో ఆమె ఎంట్రీ సినిమాకే హైలైట్. ఒక సాధారణ మధ్యతరగతోడి భార్య ఎలాగైతే ఉంటుందో అలాగే కనిపించింది. ఖర్చుల విషయంలో ఈ మధ్య తరగతోడి పెళ్లాం వెనకడుగు వేయొచ్చేమో కానీ.. ప్రేమను పంచే విషయంలో తగ్గేదేలే అనేట్టు చేసింది సంగీర్తన.

ఇక ఈ సినిమాలో కనిపించేవి చాలా లిమిటెడ్ రోల్స్. హీరో, హీరోయిన్, పేరెంట్స్, బామ్మ, లాయర్, జడ్జీ.. వీళ్లే కనిపిస్తారు. కానీ ప్రతి పాత్రకు తగిన ప్రాధాన్యత కల్పించారు. ముఖ్యంగా వెన్నెల కిషోర్ అయితే.. లాయర్ పాత్రలో చాలా రోజుల తరువాత ఫుల్ లెంగ్త్ కామెడీతో పొట్ట చెక్కలు చేశారు. అంతేకాదు.. ఇద్దరు బిడ్డల్ని కని.. ఫ్యామిలీ బాధ్యతల్ని మోసే తండ్రి ఎలాంటి ఇబ్బందుల్ని ఫేస్ చేస్తాడో ఎమోషనల్‌గా చూపించారు.

అసలు కోర్టు మొహం తెలియని ఈ తింగరి లాయర్.. స్నేహితుడైన ప్రసాద్ కండోమ్ కేసుని తొలి కేసుగా తీసుకుని కోర్టులో వాదించే సీన్లు థియేటర్‌లో గొల్లున నవ్వేట్టు చేసింది. ఈ కేసుతో వెన్నెల కిషోర్.. కండోమ్ కిషోర్ అయిపోతాడు. ఈ వింత కేసు వాదిస్తూ.. మీడియాతో మాట్లాడే సీన్ హైలైట్. క్లైమాక్స్‌లో అతనిలో అసలుసిసలు లాయర్ బయటకు వచ్చి.. వాదించే సీన్‌కి విజిల్స్ మోత మోగింది. తల్లి బిడ్డని కడుపులో మోస్తుంది.. మనం మన ఆలోచనలతో మోస్తాం అని చెప్పే డైలాగ్‌తో పాటు.. వెన్నెల కిషోర్ చెప్పిన డైలాగ్‌లకు చాలా చోట్ల విజిల్స్ పడ్డాయి.

ఇక జడ్జీగా రాజేంద్రప్రసాద్.. అదరగొట్టేశారు. చాలా ఏళ్ల తరువాత రాజేంద్ర ప్రసాద్ కామెడీ టైమింగ్ పండింది. జంధ్యాల సినిమాలో రాజేంద్ర ప్రసాద్ గుర్తొస్తారు. కండోమ్ కంపెనీ తరుపున వాదించే క్రిమినల్ లాయర్‌గా మురళీశర్మ కీలక పాత్రలో కనిపించారు. అలాగే ప్రభాస్ శ్రీను కూడా లాయర్ పాత్రలో ఫన్ జనరేట్ చేశారు. అతనికి అసిస్టెంట్‌గా చేసిన సునీతకి కూడా ప్రాధాన్యత దక్కింది. ముఖ్యంగా కోర్టు సీన్లలో వెన్నెల కిషోర్.. సునీతపై వేసే పంచ్‌లు బాగా పేలాయి. కడుపుబ్బా నవ్వించాయి. ఇక సుహాస్ బామ్మగా నటించిన పెద్దావిడ అయితే అదరగొట్టింది. అసలు కథని మలుపుతిప్పిందే ఈ బామ్మే. చివర్లో బామ్మ పెద్ద 'బొక్కే' పెట్టింది. ఆ ట్విస్ట్ ఏంటో తెరపై చూస్తేనే బాగుంటుంది.

**సాంకేతిక నిపుణులు:**

ఇక ఈ సినిమాకి మరో మేజర్ హైలైట్ సాంగ్స్. బేబీ చిత్రంతో సంగీత దర్శకుడిగా సంచలనం అయిన విజయ్ బుల్గానిన్ మరోసారి తన మెలోడీతో మ్యాజిక్ చేశాడు. నా ఫేవరెట్ నా పెళ్ళాం అనే సాంగ్ అయితే.. ప్రతి భర్తకే కాదు.. భార్యకి కూడా విపరీతంగా నచ్చేస్తుంది. చాలామంది భర్తల ఫోన్‌లకి ఈ సాంగ్ కాలర్ ట్యూన్ కాబోతుంది అనడంలో సందేహం లేదు.

ఇక నిర్మాతలుగా దిల్ రాజు, హన్షిత రెడ్డి, హర్షిత్ రెడ్డిలకు ఈ పండక్కి కాసుల పంట కురిసినట్టే. అసలు దిల్ రాజు.. ఇలాంటి టిపికల్ సబ్జెక్ట్‌ని ఎంచుకోవడం.. కండోమ్ చుట్టూ అల్లిన కథపై నమ్మకం ఉంచడాన్ని బట్టి చూస్తే అతని జడ్జిమెంట్ మరోసారి తప్పలేదనిపిస్తుంది.

**ఓవరాల్‌గా..**

'జనక అయితే గనక' అందర్నీ మెప్పించే చిత్రం. ఫ్యామిలీ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యే ఈ ఫెస్టివల్ ట్రీట్. సుహాస్ 'సేఫ్టీ'.. కడుపుబ్బా నవ్విస్తుంది. పెళ్లై.. పిల్లల్ని కనాలా వద్దా అని వాయిదాలు వేసే వారు మాత్రం తప్పక చూడాల్సిన చిత్రం

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటీ పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 13.10.2024 నుంచి 19.10.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంసంతానం వృద్ధి పరంగా ముందుకు సాగుతారు. మీ ఆలోచన విధానం బాగుంటుంది నిర్ణయ సామర్థ్యం పెరుగుతుంది ఇష్టమైన కార్యక్రమాల్ని నిర్వహిస్తారు, కుటుంబంలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది.ఎదురుచూస్తున్న వర్తమానాలు అందుకుంటారు మొత్తం మీద లాభదాయకముగా ఉంటుంది. ఇతరుల సహకారం బాగుంటుంది. ఇతరులకు సలహాలు ఇస్తారు. వృత్తిపరమైన అభివృద్ధి. తెలివితేటలు ఉపయోగించి చాకచక్యంగా పనులు నిర్వర్తించి మంచి పేరు గుర్తింపు తెచ్చుకుంటారు. నూతన నిర్మాణాల కొరకు ఆలోచన అధికం చేస్తారు. పనులు అవలీలగా సాధించుకుంటూ ముందుకు వెళ్లి పోతారు. ఉద్వేగాలకులోనై కుటుంబ సంబంధమైన ముఖ్యమైన కార్యక్రమాల లో ఇబ్బందులకు గురవుతారు.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ప్రారంభంలో నూతన బాధ్యతలు పెరుగుతాయి శ్రమ పెరుగుతుంది. వృత్తిపరమైనఅంశాలుఅనుకూలంగాఉంటాయి. భాగస్వామితో కలిసి కుటుంబ పరమైన ప్రయాణాలు ఇబ్బంది పడకుండా జాగ్రత్త వహించాలి. వ్యాపారపరమైన అంశాలలోజాగ్రత్తలుతీసుకోవాలి.తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. దూర ప్రదేశాలలోఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు అధిక శ్రమతో కొంతవరకు అనుకూలంగాఉంటుంది.వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ అవసరము. దూర ప్రదేశంలో ఉండే వ్యక్తులతో మాట్లాడేట ప్పుడు జగడములు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతరులతో శత్రుత్వములు రాకుండా వ్యవహరించాలి. వారం మధ్యలో తండ్రి పెద్దల సహకారంతో పాటుగా, సంఘాల పేరు ప్రతిష్టలు కలిగిన వ్యక్తులు కూడా సహకరిస్తారు .



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో తోబుట్టువులతో అభిప్రాయ బేధములు రాకుండా జాగ్రత్త తీసుకోవాలివారసత్వపు ఆస్తుల చర్చల మీద, భూమికి సంబంధించిన అంశాలపట్లశ్రద్ధ తీసుకుంటారు మీఆరోగ్య విషయంలో,రహస్యశత్రువులఅంశాలలో కొత్త ఘర్షణ ఉంటుంది. దూర ప్రదేశములలో ఉండే వ్యక్తుల సహకారంతో పనుల కోసం ప్రణాళికలు ఏర్పరచుకుంటారు.. వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది ఉన్నతాధికారులు సహకరిస్తారు కొత్త బాధ్యతలు అప్పచెప్తారు. గృహ సంబంధ అంశాల కొరకు వాహన మార్పుల కొరకు ఆలోచన చేస్తారు. విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. సంబంధం లేని వ్యక్తుల జోక్యం దూర ప్రదేశాల్లో ఉండే వారి సలహాల వచ్చే ఆటంకాలు చికాకులు కలిగిస్తాయి



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో దీర్ఘకాలిక పెట్టుబడుల విషయంలోనూ, ఇష్టమైన వ్యక్తులతో అభిప్రాయ బేధాలు, ఘర్షణలు రాకుండా జాగ్రత్త వహించాలి.సంఘాల్లో వ్యాపార రంగంలో అనుభవం ఉన్న నూతన వ్యక్తుల పరిచయాలు. భాగస్వామికి సంబంధిం చిన వృత్తిపరమైన విషయాలలో, ఆదాయ అంశాలలో ఆకస్మిక మార్పులు. వివాహ సంబంధమైన అంశాలలో తొందరపాటు నిర్ణయాలు తగవు. వారం మధ్యలో చేస్తున్న పనుల పట్ల అసంతృప్తి ఆటంకాలు. ఉన్నత విద్య కోసం ప్రయత్నం చేసే విద్యార్థులకు అధిక శ్రమ. తండ్రితో చర్చించి నెమ్మదిగా నిర్ణయాలు తీసుకోవడం కొంతవరకు మంచిది. వృత్తి పరమైన విషయాలలో కొంత నిరాశక్తత, అధిక శ్రమ. సమయానికి వారు అందించటం వల్ల ముఖ్యమైన పనులు కొంతవరకు ముందుకు సాగుతాయి



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోమీ శక్తి మీద మీకు నమ్మకం పెరుగుతుందిరోగ నిరోధక శక్తితో పాటు శత్రువులపై విజయం సాధిస్తారు. సంఘములో గౌరవంకీర్తిప్రతిష్టలు నూతనపరిచయాలు, భాగస్వామికి గౌరవం.రుణాలు చెల్లిస్తారుఆగిపోయిన పనులు ముందుకు పెడతాయి. ఇతర సహకారంతో అనుకున్న పనులను పెద్ద శ్రమ లేకుండాసాధించుకుంటారు. శ్రమకు తగిన సన్మానాలు పొందుతారు. నూతన వృత్తులకు అవకాశాలు లభిస్తుంది. వారం మధ్యలో ఉన్నత అధికారులతో, ప్రభుత్వ రంగంలో ఉండే వ్యక్తులతో నిదానంగా వ్యవహరించి పనులు ముందుకు తీసుకువెళ్లాలి. గౌరవం తగ్గకుండా చూసుకోండి. ఆకస్మికమైన ఖర్చులు మాట నిలబెట్టుకోలేని వాగ్దానాలు ఇబ్బందుల గురిచేస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు మానసిక ఒత్తిడిని)



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలోనూతన వృత్తి కొరకు చేయు ప్రయత్నాలు,ఆగిన పనులు ముందుకు వెళతాయి. ఆరోగ్యం బాగుంటుంది. తోబుట్టువులు విషయాలు, వృత్తి సంబంధించిన ఆలోచనలు ప్రశాంతతను తగ్గిస్తాయి. పట్టుదలగా వ్యవహరించి మిత్రుల సహకారంతో, మీ నైపుణ్యమైన కమ్యూనికేషన్తో సాధించుకుంటారు. మీ దగ్గర తీసుకున్న రుణము ఇతరులు కొంతవరకు మీకు చెల్లిస్తారు. పోటీలలో అధిక శ్రమతో నెగ్గుతారు. సంతాన అభివృద్ధి పరంగా ముందుకు వెళుతుంది. సంఘంలో గుర్తింపు గౌరవం నూతన పరిచయాలు ఏర్పడతాయి. తల్లితరపు బంధు వర్గాన్ని కలుస్తారు. వారితో అబిప్రాయ భేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో శ్రద్ధ అవసరం. తల్లిదండ్రులతో కలిసి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోసృజనాత్మకత, భాగస్వామి సంబంధ ఆత్మీయుల రాకపోకలు, సంతాన సంబంధం నూతన పెట్టుబడులు, గృహ సంబంధ ఆదాయాల మీద చర్చలు ఆలోచనలు భూ సంబంధ విషయాల గురించిపెట్టుబడుల గురిం ,ముందుకుసాగుతాయి.విందు వినోదాలు లో పాల్గొనడం, ఉపాసన బలం పెంచుకోవడం.మానసిక ప్రశాంతత చాలా వరకు తక్కువగా ఉంటుంది. పాత ఆలోచనలు అదేపనిగా గుర్తుకు వస్తూ మనసులో స్థిరత్వం తక్కువ. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారంతో పనులు సాధించుకుంటారు, ఇంతవరకు ఆగిన పనులు అవలీలగా ముందుకు సాగుతాయి, ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరము రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి, పాత రుణములను కొంతవరకు తీరుస్తారు. ఖర్చులు అధికముగా ఉంటాయి..



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోవిద్యార్థులు పోటీ పరీక్షలలో శ్రమ తో విజయాన్ని సాధిస్తారు .వ్రాత నైపుణ్యాలు పెరుగుతాయి. పట్టుదలగా అనుకున్న పనులు సాధిస్తారు. విద్యా వాహన గృహ సౌకర్యాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిపరమైన అభివృద్ధి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయిధైర్య సాహసాలు పెరుగుతాయి.స్వతంత్రంగా ఆలోచనలుచేస్తారు. సంతానపరమైనవిషయాలలోసృజనాత్మకఅంశాలలోపెట్టుబడికిసంబంధించినఆలోచనలలో కొత్త నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. గృహ వాహన సంబంధ అంశాల కొనుగోలు కొరకు లాభపరమైన నిర్ణయాలు చేయడం జరుగుతుంది. వృత్తిపరంగా అభివృద్ధి, గౌరవం పెరుగుతుంది. ఉన్నత అధికారులతోనూ రాజకీయ నాయకులతోనూ కలిసి వృత్తిపరమైన విషయాలలో చర్చిస్తారు. ఆరోగ్య, రోగ నిరోధక విషయముల పట్ల శ్రద్ధ అవసరము.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలోఖర్చులు ఊహించిన దానికన్నా ఎక్కువగా ఉంటాయిఉద్వేగాలను, కఠినమైన మాటలను కోపాన్ని నియంత్రించుకోవాలికుటుంబ సంబంధమైన ప్రయాణములు, భాగస్వామ్య వ్యవహారాలలో అపార్థాలు రాకుండా జాగ్రత్త వహించాలి. . విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. కమ్యూనికేషన్ బాగుంటుంది. జ్ఞాపక శక్తిని పెంచుకునే విధంగా కృషి చేస్తారు. వ్రాత నై పుణ్యాలు బాగుంటాయి. కొత్త పెట్టుబడుల గురించి ఆలోచన చేస్తారు. గృహ, విద్య వాహన, వాతావరణం లో కొంత అసౌకర్యం ఉన్నప్పటికీ కొంత ప్రశాంతంగా ఆలోచించి ఆత్మీయ సహకారంతో దాని అధిగమిస్తారు. ఇంటిలోని పెద్దలతో అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆరోగ్యపరమైన విషయాలలో వ్యక్తిగత శ్రద్ధ అవసరము.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో భూ సంబంధమైన పరమైన అంశాలలో, ఆదాయముబాగాఉంటుంది.చమత్కారంగా మాట్లాడతారు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ పనులు సాధించుకుంటారు. ఉద్వేగములు అధికంగా ఉంటాయి. ఆత్మీయుల సహకారము తోడ్పడుతూ అనుకున్నపనులుసాధించుకుంటారు. రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు ఉన్నత అధికారులు సలహా సంప్రదింపులతో కొంత కాలముగా ఆగి ఉన్న పనులను మొదలుపెడతారు. నిర్ణయి సామర్థ్యం బాగుంటుంది పరాక్రమం పెరుగుతుంది. సంతృప్తి పెరుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. విందువినోదలో పాల్గొంటారు. సంతానమునకుఅభివృద్ధి,ఆత్మీయులు సహకరిస్తారు.విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది, s



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోశారీరక శ్రద్ధ, వ్యాయామ ప్రాణయమాలు చేస్తారు .వృత్తిపరమైన అధిక శ్రమతో నిద్రలేమి ఇబ్బంది పెడు తుంది.నూతన శక్తితో మనసు ఉత్సాహంగా కొత్త నిర్ణయాలు కొరకుఆలోచనలుచేస్తుంది. విందువినోదాల్లో ఖర్చులు అధికము . గౌరవముకీర్తిపెరుగుతుంది. సంఘంలోగుర్తింపు, కుటుంబంతో, మిత్రులతోకలిసిసమయాన్ని సద్వినియోగ పరచు కుంటారు. తోబుట్టులతో అభిప్రాయబేధాలు రాకుండా జాగ్రత్తగావ్యవహరించాలి.సమయస్ఫూర్తితో ఆకర్షణీయముగా మాట్లాడి ఇతరుల మనసును గెలుస్తారు. కుటుంబంలో మీ ఆధిపత్యం పెరుగుతుంది. ఖర్చులు మాత్ర మే కాకుండా ఆరోగ్య విషయంలో కూడా కొంత శ్రద్ధ తీసుకోవాలి. వాగ్దానం నిలబెట్టుకోవడం కొంత వరకు కష్టం అవుతుంది. ధన విషయంలో ఆటంకాలు.శక్తికిమించినఖర్చులు.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో శిరోవేదనశారీరక శ్రమ నిద్రలేమి, కొంత ఇబ్బంది ని కలిగిస్తాయి ఆరోగ్య పట్ల శ్రద్ధ పెంచడం మేలు.ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. గృహ, వాహన పరమైన లాభాలు. తల్లితండ్రుల సహకారం. కుటుంబ పరమైన విషయాల్లో, బంధువుల కొరకు ఖర్చులు చేస్తారు. మాట్లాడే మాటల వల్ల అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి. కంటికి సంబంధించిన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. నిర్ణయాలు తీసుకుంటారు. ఉన్నత అధికారుల సహకారంతో అనుకున్న పనులు అనుకున్నసమయాన్నిపూర్తిచేస్తారు.వృత్తిపరమైన అభివృద్ధి. క్రింద వారి సహకారము కొంతవరకు తక్కువ ఉన్నప్పటికీ చాకచక్యముతో అన్నిటిని అధిగమిస్తారు. పౌరుషంగా నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణములాభిస్తాయి.


మానస వారణాసి